తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జులై 12, 2025 | సంపుటి-1 సంచిక-212 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily



- కట్టర్ హిందూవాదులకు మింగుడుపడని వైనం
- సిద్ధాంతాలకు కట్టుబడితే రాజీనామా దండనా?
- కార్యకర్తల మనోభావాలు దెబ్బతినవా?
- హిందువాదుల్లో తలెత్తుతున్న ప్రశ్నలు

రాజాసింగ్ పై వేటు..

# హిందువాదులకు గొడ్డలిపెట్టు!

## రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై హిందువుల్లో చర్చ

భారతదేశంలో ప్రముఖ జాతీయస్థాయి రాజకీయ పార్టీలలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒకటి. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధిక సంఖ్యాక వర్గ మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయరక్షణ దీని భావజాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి పునాదిని ఇస్తున్నాయి. అయితే భాజపా భావజాల యుద్ధ నినాదము మాత్రం హిందుత్వమే (సాంస్కృతిక హిందూ జాతీయ వాదం). ఇలాంటి పార్టీలో ప్రతీ కార్యకర్త ఒక కట్టర్ హిందూవాదిగా తన గొంతును వినిపిస్తాడు. అదేకోవలోకి గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేరుతారు. నిక్కచ్చిగా హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు..హిందూ వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకున్నారు...గో సంరక్షణ పేరుతో వేలాది గోవులను రక్షించారు..ఇవన్నీ ఒక బీజేపీ నేతగా, సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడిగా పార్టీ మనుగడ కోసం పోరాడినవే. అలాంటి వ్యక్తి బీజేపీకి కట్టర్ హిందూ వాదిగా పేరుపొందారు. రాజాసింగ్ రాజీనామాను అధిష్టానం ఆమోదించడం పట్ల పార్టీ కార్యకర్తలు, హిందువులు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 3లో

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## విద్యార్థుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- మెనూప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి
- వసతి గృహ పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధపెట్టాలి
- ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య
- వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష

4





## ప్రమాద భరితంగా చెరువులు, కుంటలు

- పట్టించుకోని అధికారుల
- మండల ఇరిగేషన్ శాఖ అధికారి జాడెక్కడ..?
- ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నట్లా లేనట్లా?

5



## భూ సేకరణ సరే.. పరిహారం ఏదీ?

- అభివృద్ధి పేరుతో రైతుల నుంచి అసైన్డ్ భూములను లాక్కున్నారు
- హెచ్ఎండిఏ మోడల్ లే ఔట్ లో 600 గజాలు ఇవ్వాలి
- రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం
- న్యాయం చేసే వరకు పోరాడుతాం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

4

## ఆకతాయిలకు చెక్‌పెట్టాలి

- భరోసా సెంటర్‌లో సమస్యకు సత్వర పరిష్కారం
- బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడాలి
- మహిళలపై జరిగే నేరాలను అరికట్టాలి
- స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ చేతన

సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ

2





## ముళ్ల పొదల మధ్య వైకుంఠ ధామాలు

- స్నానాల గదులు, మంచినీటి ట్యాంకులు నిరుపయోగం
- లక్షలు పెట్టి నిర్మాణం
- వినియోగంలో లేక నిరుపయోగం
- అధికారులు స్పందిస్తే అందరికీ అవకాశం

5

# రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు వేళాయే

- ఆషాడ మాసం బోనాలు.. అదిరిపోయే ఏర్పాట్లు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం
- మూడు రోజులు జరగనున్న ఉత్సవాలు
- భారీసంఖ్యలో భక్తులు హాజరు కావాలి నిర్వాహకులు





**కౌడిపల్లి, జులై 11 (సిరి న్యూస్) :** శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, డిజె సౌండ్ మోతలు, యువకుల చిందులు, యువతుల కోలాటాలు , మహిళలు బోనాలు, బతుకమ్మ ఆటలతో ఆషాడ మాసం బోనాల సంబరం మొదలవుతుంది.. ప్రతి ఏటా గ్రామ దేవతలకు నిర్వహించే ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలకు వేళయింది మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలు ఉత్సవాలు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ నిర్వహణ గౌడ సంఘం సభ్యులు తెలిపారు. తేది 13 ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు, తేదీ 14 సోమవారం గంగకు పోవుట, ఒగ్గు కథ, తేదీ 15 మంగళవారం ఎల్లమ్మ లగ్నం, ధ్వజస్తంభం పూజ, ఎల్లమ్మకు బోనాలు ఒగ్గు కళాకారులచే ఒగ్గు కథ ,అలాగే ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ను పురస్కరించుకొని ఆలయాన్ని నిర్వాహకులు ఈ తీరొక్క పువ్వులతో, విద్యుత్ దీపాలతో ,పచ్చటి తోరణాలతో, రంగుల కాగితాలతో, విద్యుత్ వెలుగులతో దేవుళ్ళ చిత్రపటాలతో బోర్డులు గ్రామం నుండి ఆలయం వరకు ఏర్పాటు చేశారు. ఒగ్గు కళాబృందం చే ప్రత్యేక కార్యక్రమాలు గడ్డమీద ప్రవీణ్ కుమార్ గౌడ్, పూజారి, గువ్వల కరుణాకర్ కళాబృందం చే ప్రతిరోజు ఒగ్గు కథ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బోనాల జాతర ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని గౌడ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.



# ఆకతాయిలకు చెక్‌పెట్టాలి

- భరోసా సెంటర్‌లో సమస్యకు సత్వర పరిష్కారం
- సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ
- బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడాలి
- మహిళలపై జరిగే నేరాల గురించాలి
- స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ చేతన



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఎస్పి చేతన సందర్శించారు. ఈ సందర్భంగా చేతన భరోసా సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతీ రికార్డును ఆన్లైన్ చేయాలని సూచించారు. భరోసా సెంటర్ కు వచ్చిన బాధ్యత మహిళలకు అన్ని రకాల సేవలు ఒకే గొడవ కింద అందించే విధంగా చూడాలని భరోసా సిబ్బందికి సూచించారు. జిల్లా పోలీసు శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలో తదితర శాఖల సమన్వయంతో బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగే విధంగా మెడికో, లీగల్ సేవలు అన్ని భరోసా సెంటర్లో నిర్వహించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పొక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు. షి టీమ్ బృందాలు వివిధ స్కూల్స్, కళాశాలల వద్ద విద్యార్థుల భద్రతకై నిరంతరం గస్తీ కాస్తూ ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలని అన్నారు. ఈ విజిటింగ్ భరోసా నోడల్ అధికారి సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ ఈ.సంజీవ రావు, ఇన్స్పెక్టర్ రామానాయుడు, భరోసా సెంటర్, షి టీమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# ఫుట్ పాత్ లపై ట్రాన్స్ ఫార్మర్లతో జాగ్రత్త

## ప్రమాదకరంగా మారిన ఫుట్ పాత్

**నర్సాపూర్ ,జూలై 10 (సిరి న్యూస్):** జాతీయ రహదారి నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి పాదచారుల కోసం రహదారి గుండా పట్టణాలలో,రద్ది గల ప్రదేశాలలో ఫుట్ పాత్ నిర్మిస్తారు. అలాంటి ఫుట్ పాత్ నర్సాపూర్ పట్టణంలో చిరు వ్యాపారస్తులు ఆక్రమణతో పాటు ఫుట్ పాత్ మధ్యలో విద్యుత్ ట్రాన్ ఫార్మరులు ఏర్పాటు చేయడంతో పాద చారులకు ప్రమాదకరంగా మారాయి వర్షాకాలం కావడంతో ఫుట్ పాత్ పై నడిచి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. కళాశాల, పాఠశాల విద్యార్థులు నడవలేని స్థితిలో ఫుట్ పాత్ ఉండటంతో రహదారిపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీ గల ప్రదేశాలలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ పెట్టడం ప్రమాదకరం అని తెలిసి నర్సాపూర్ పట్టణంలో జాతీయ రహదారి ఫుట్ పాత్ పై ఆరు ట్రాన్స్ ఫార్మర్స్ విద్యుత్ అధికారులు బిగించారు వాటికి కనీసం రక్షణ వలయాలు లేకపోవడం స్థానిక ప్రజలు పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇకనైనా విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్తగా ట్రాన్స్ ఫార్మర్లు ను తొలగించడం లేక వాటికి రక్షక వలయాలు ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుచున్నారు,



## రాజాసింగ్ పై వేటు...

# హిందువాదులకు గొడ్డలిపెట్టు!



- రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై హిందువుల్లో చర్చ
- కట్టర్ హిందూవాదులకు మింగుడుపడని వైనం
- సిద్ధాంతాలకు కట్టుబడితే రాజీనామా దండనా ?
- కార్యకర్తల మనోభావాలు దెబ్బతినవా ?
- హిందువాదుల్లో తలెత్తుతున్న ప్రశ్నలు

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) : భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివృద్ధి పథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం మొదలగునవి పార్టీ రాజ్యాంగములో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. అంతాకాకుండా దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది. ఇలాంటి సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్న వ్యక్తి గోషామహల్ రాజాసింగ్ అని ప్రతి బీజేపీ కార్యకర్త గర్వంగా చెబుతుంటారు. అలాంటి వ్యక్తిని పార్టీ అధిష్టానం రాజీనామాను ఆమోదించడం పట్ల సగటు బీజేపీ కార్యకర్త మనోవ్యధకు గురవుతున్నారు. ఎవరిని కదిలించినా రాజాసింగ్‌ను పార్టీ దూరం చేసుకోవడం సబబు కాదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### శివాజీ విగ్రహాల ప్రతిష్టలో పాలుపంచుకుంటూ...

తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఆ కార్యక్రమానికి రాజాసింగ్‌ను పిలవడం ఆనవాయితీగా మారింది. ప్రతీ హిందువు శివాజీల మనుగడ సాగించాలని, ముఖ్యంగా బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడిన కరుడుకట్టిన కార్యకర్తలు కోరుకుంటారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సైతం ఎక్కడ శివాజీ విగ్రహాలు ప్రతిష్టించినా కచ్చితంగా రాజాసింగ్‌ను ఆహ్వానించేవారు. అంతలా రాజాసింగ్‌కు హిందువులు గౌరవం ఇచ్చారు. హిందుత్వాన్ని దెబ్బతినే మతతత్వ శక్తుల నుంచి కాపాడుకునేందుకు రాజాసింగ్‌లాంటి నేతలు పార్టీకి ఎంతో అవసరమని కార్యకర్తలు భావిస్తున్నారు.

### కటర్ హిందువులకు మింగుడు పడని వైనం

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తలకు కొందరు నాయకులు రోల్ మాడల్‌గా నిలుస్తారు. ఆర్ఎస్ఎస్‌లో జీవితాలను త్యాగం చేసిన వ్యక్తులు ఎందరో ఉన్నారు. అలాంటి సిద్ధాంతపరమైన పార్టీలో పనిచేసే ప్రతీ కార్యకర్త తాను హిందువునని గర్వంగా చెప్పుకుంటారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం అదేకోవలోకి వస్తారు. హిందూ సంరక్షణ కోసం రాజాసింగ్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నో వ్యాఖ్యలు చేయడంతో వందకు పైగా కేసులు నమోదయ్యాయి. గో సంరక్షణపై రాజాసింగ్ అనేక చర్యలు చేపట్టారు. ఒకదశలో కరుడుగట్టిన హిందువాదులకు రాజాసింగ్ ఒక రోల్ మాడల్‌గా నిలిచారు. గతంలో బీజేపీ రాజాసింగ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పటికీ హిందువులకు ఆయనొక హిందుత్వ నేతగా ముద్రపడ్డారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజాసింగ్ రాజీనామాను ఆమోదించడం కార్యకర్తలకు మింగుడు పడని విధంగా తయారైందని పలువురు కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.

### పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడాల్సిందే...

హిందుత్వ వాదంతో ముడిపడిన బీజేపీ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలను ప్రతీ కార్యకర్త గౌరవించాల్సిందే. పార్టీ నిబంధనలకు ఎవరు కూడా వ్యతిరేకించకూడదు. అయితే పక్కా హిందూవాదిగా అటు పార్టీకి, ఇటు హిందువులకు పక్కా నేతగా ఉండే రాజాసింగ్‌లాంటి వారిని పార్టీ దూరం పెట్టడం కార్యకర్తల మనోభావాలు దెబ్బతినడమే కాకుండా పార్టీ పట్ల కార్యకర్తల్లో మరో అభిప్రాయం ఏర్పడుతుందని పలువురు భావిస్తున్నారు. పార్టీలో నాయకత్వమైనా, కార్యకర్త అయినా పార్టీ సిద్ధాంతాలకు, నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిందే. రాజకీయ పరిణామాలతో సంబంధం లేకుండా దేశం, హిందూ సంప్రదాయం, ధర్మం అనే భావజాలాలు కలిగిన ప్రతీ కార్యకర్త రాజాసింగ్ రాజీనామా విషయంలో మాత్రం మనోవేదనకు గురవుతున్నారనేది పలువురు హిందూవాదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అస్తవ్యస్తంగా రహదారులు !

- కంకర తేలి గుంతలమయమైన రోడ్లు
- ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోనికి వైనం
- ప్రకటనలకే పరిమితమైన పాలకుల హామీలు
- పట్టించుకోని అధికారులు

**చేగుంట, జులై 11 (సిరి న్యూస్)** చేగుంట మండలంలో 29 గ్రామపంచాయతీలు 58,865 జనాభా ఉంది, ఈ మండలానికి ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి కలదు, మండలంలో రోడ్డు భవనాల, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని, ప్రధాన రహదారులతో, పాటు అంతర్గత రోడ్ పరిస్థితి చాలా దారుణంగా తయారైంది, మండలంలో చాలా గ్రామాలలో, చాలాచోట్ల రహదారుల వెంబడి కంకర తేలి, గుంతలుగా, మాయంగా మారాయి, రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరి దారుణంగా ఉంటుందని చెప్పాలి, గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులతో వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు, పలు గ్రామాల్లో కొన్ని ఏళ్లుగా రోడ్లు పనులు చేపట్టక పోగా, అవి అసంపూర్తిగా నిలిచిపోయాయి, దీంతో గుంతల మయమైన కంకర తేలిన రోడ్లలో, వాహనదారులు, ధూళితో అవస్థలు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది, మండలంలో చాలా గ్రామాల్లో అధ్వాన రోడ్ల వల్ల వాహనదారులు తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు, కొన్ని గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది, రాత్రి సమయంలో గుంతల పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చాలా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు, ఎన్నికల సమయంలో రోడ్లను బాగు చేసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రగల్భాలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతల మాటలకే పరిమితం అవుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ప్రగతికి సోపాలైన గ్రామ రోడ్లను అభివృద్ధి చేయడంలో, అధికార యంత్రం, తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుందని, గ్రామస్తులు మండిపడుతున్నారు, ఇప్పటికైనా పాలకులు, అధికారులు, ప్రత్యేక చొరవ చూపి రోడ్లను బాగు చేయాలని, మరమ్మత్తులు, పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



### చేగుంట రోడ్ల దుస్థితి

1, మండల పరిధిలోని భీమ్రావుపల్లి, చిత్తోజుపల్లి మీదగా ధర్మారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి,

2, కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్నశివనూర్, పెద్దశనూర్ గోపాల్పూర్, చందాయి పేట్, రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది,

3, మక్క రాజుపేట నుండి గొల్లపల్లి వరకు, మట్టి రోడ్డు ఉంది, దీనిని దాంబర్ రోడ్డు వేయవలసిన అవసరం ఉంది, కన్యారం గ్రామం నుండి, రుక్మాపూర్ వరకు మట్టి రోడ్డు ఉంది దీనిని బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది,

# భూ సేకరణ సరే.. పరిహారం ఏదీ?




## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అసైన్ రైతుల నుంచి భూములు సేకరించడంలో చూపిన ఉత్సాహాన్ని అధికారులు భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో చూపడం లేదని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. ఫసల్వాది, ఆరుట్ల, ఇంద్రకరణ్, కంది గ్రామాలలో హెచ్ఎండిఏ మోడల్ లే ఔట్ వేసేందుకు ల్యాండ్ పూలింగ్ జరిగింది. భూములు సేకరించగా అందులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 600 గజాలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఇప్పటి వరకు వారికి హక్కు పత్రాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూ తమకు అందాల్సిన పరిహారం అందించాలని అర్జీలు పెట్టిన పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. దశాబ్దాలుగా అసైన్డ్ ల్యాండ్ నమ్ముకొని జీవన ఆధారాన్ని గడిపిన పేద రైతులు ఇప్పటికి పరిహారం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ల్యాండ్ పూలింగ్ కోసం భూములు కోల్పోవడంతో రైతులకు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా రైతులకు అందాల్సిన రైతు బంధు, రైతు భీమా పథకాలు రావడం లేదు. ల్యాండ్ పూలింగ్ తో రైతుల నుంచి భూముల పత్రాలను లాక్కొని ఇప్పటి లే ఔట్ వేయలేదని... రైతులు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని అన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించాలని, లేదా వారి భూములు వారికి అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి
- వసతి గృహ పరిసరాల పరిశుద్ధంపై శ్రద్ధపెట్టాలి
- ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి
- వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరిన్యూస్) :** విద్యార్థులు మన భవిష్యత్తు అని వారికి నాణ్యమైన విద్యావాతవరణం కల్పించాల్సిన బాధ్యత సంక్షేమాధికారులదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలఅధికారులతో, జిల్లాలో వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాల విషయమే ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, మంచినీటి నాణ్యత, ఆరోగ్యకరమైన వాతావరణం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి మెనూను పాటించకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు నిబంధనలకు అనుగుణంగా యూనిఫాంలో అవసరమైన పాఠశాల సామాగ్రి అందించాలన్నారు .వసతిగృహాల్లో మరమ్మతులు చేపట్టాల్సిన మరమ్మతులు వివరాలు అందించాలని, పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలోఅ ద న పుక ల్లెక్ట ర్ చంద్రశేఖర్, సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ సంక్షేమాధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా పాల్గొన్నారు.



# సీఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరిన్యూస్):** సీఎస్ఆర్ నిధుల వినియోగానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు. ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశమే పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి. జిల్లాలోని భారీ, మధ్యతరహ,. చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి. సి ఎస్ ఆర్ నిధుల వినియోగానికి నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాలి. సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్య సౌకర్యాల మెరుపుకు ప్రత్యేక చర్యలు, సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తన ఛాంబర్ లో , జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమల వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతర చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు. నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులు పై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ మున్సిపల్ పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ లో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే ప్రతి పనిని ముందుగా పరిశీలించి ఆమోదం తెలిపే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. విద్యాశాఖలో సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలల్లో శానిటేషన్ సౌకర్యాలు టాయిలెట్లు వంటి పనులు చేపట్టాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంచే దిశగా భాగస్వామ్య సంస్థల సహాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సి పి ఓ బాలశౌరి, డి సి హెచ్ ఓ సంగారెడ్డి , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, డిఈఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు .



# శిథిలావస్థకు ఎల్లమ్మతల్లి దేవాలయం

**అందోల్, జులై 11 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం మొదలు అవడంతో తెలంగాణ రాష్ట్రమంతా సాంప్రదాయంగా వస్తున్న బోనాల పండుగ సంబరాలు మొదలయ్యాయి.ఆందోల్ గ్రామంలో ప్రధాన రహదారి పైన ఉన్న పేరుగాంచిన ఎల్లమ్మ తల్లీ దేవాలయం శిథిలవస్థకు చేరుకుంటుంది. దేవాలయంలో ఉన్న ఏళ్ళ నాటి వేపచెట్టు వెండిపోయి చెట్టు యొక్క పెద్ద కొమ్మలు విరిగిపోయి ఆలయంలో ఉన్న గోడ పైన ఉండడంతో వచ్చే పోయే భక్తులకు ప్రమాదకరంగా మారింది. మంగళవారం వచ్చింది ఆంటే చాలు భక్తులు ఎంతోమంది గుడిలోకి వచ్చేవారు ఇప్పుడు శిథిల అవస్థకు చేరిన గుడిని ఎందుకు పట్టించుకోవడం లేదు అంటే రంగురంగులతో ఉన్న గుడినే మొక్కుతున్నారు కానీ శిథిలవస్తకు చేరుకున్న అందోల్ ఎల్లమ్మ గుడిని ఎందుకు పట్టించుకోవడం లేదు అందోల్ ప్రజలు ఈ దేవాలయం పైన వెంటనే గ్రామ ప్రజలు కానీ మున్సిపల్ సిబ్బంది కానీ బోనాల పండుగ వస్తుంది కాబట్టి ఆలయం చుట్టుపక్కల శుభ్రం చేయాలని కొందరు గ్రామ ప్రజలు కోరారు.



# ముళ్ల పొదల మధ్య వైకుంఠ ధామాలు

- స్నానాల గదులు, మంచినీటి ట్యాంకులు నిరుపయోగం
- లక్షలు పెట్టి నిర్మాణం
- వినియోగంలో లేక నిరుపయోగం
- అధికారులు స్పందిస్తే అందరికీ అవకాశం



( సిరి న్యూస్ గుమ్మడిదల ) వైకుంఠ ధామాల వద్ద ఏర్పాటు చేసిన స్నానాల గదులు, మంచినీటి ట్యాంకులు ముళ్ళ పొదల మధ్య నిండిపోయినాయి. లక్షలు పెట్టి నిర్మాణం చేపట్టిన నిరూపయోగంగా మారినాయి. వాటిని పట్టించుకునే వారే లేక లక్షల్లో ప్రజా ధనం వృధా అయిపోయింది. వినియోగంలోకి తెస్తే ఎంతోమందికి మేలు కలుగుతుంది. ఇలా మండలంలోని ప్రతి వైకుంఠధామాల పరిస్థితి ఇలా మారింది. లక్షల రూపాయలు పెట్టి నిర్మాణం చేపట్టిన వైకుంఠ ధామాల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. అక్కడ ఏర్పాటుచేసిన గదులు, మంచినీటి ట్యాంకులు, బోరు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. వీటి నిర్వహణ బాధ్యత ఎవరిది. ఎవరికోసం ఏర్పాటు చేశారు. ఎందుకోసం ఉన్నాయి అన్న కోణంలో ఆలోచిస్తే ఎక్కడి నుంచో బతుకుదెరువు కోసం వచ్చిన వారికి భూమిలేని వారికి దహన కార్యక్రమం చేయలేని వారికి ఈ వైకుంఠధామాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. వాటిని పట్టించుకునే అధికారులే కరువయ్యారు. ప్రస్తుతం గుమ్మడిదల మండలంలో ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేశారు కానీ వాటి నిర్వాహణ బాధితులను మరిచిపోయారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకుని సరైన తీరులు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### అన్నారంలో చెట్ల పొదలతో కమ్మేసిన స్నానాలు గదులు

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలోని వైకుంఠ దామం వద్ద దహన కార్యక్రమాల అనంతరం స్నానాలు చేసిన తరువాత బట్టలు మార్చుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన గదులు చెట్ల పొదల మధ్య నిండిపోయినాయి. అదేవిధంగా రెండు మినీ ట్యాంకులను ఏర్పాటు చేసిన వాటి ఆనవాలే లేకుండా ఉన్నాయి. అక్కడికి వచ్చే వారికోసం సిమెంట్ కుర్చీలను తీసుకువచ్చినప్పటికీ చెట్ల పొదల మధ్యలో వదిలేశారు. అవి ఏర్పాటు చేస్తే ఎంతోమందికి కూర్చునే భాగ్యం లభిస్తుంది. ఈ విషయమై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వాటిని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# ప్రమాద భరితంగా చెరువులు, కుంటలు

- పట్టించుకోని అధికారులు.
- మండల ఇరిగేషన్ శాఖ అధికారి జాడెక్కడ..?
- ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నట్లా లేనట్లా?





**టేక్మాల్ జులై 11 (సిరి న్యూస్) :** రైతు సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అధికారుల మద్దతు అందనంత దూరాన ఉన్నట్లు అగుపిస్తుంది. మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులకు అవసరమగు చెరువులు కుంటలు నుండి నీరు సరఫరా చేసే చెరువు తూముల వద్ద పిచ్చి మొక్కలతో, ముళ్ళ కంపలతో దట్టంగా పేరుకుపోవడంతో ప్రమాద భరితంగా మారి హెచ్చరిస్తున్నాయి. కొన్ని చెరువుల వద్ద తూములకు బుంగలు పడ్డ దాఖలాలు చాలానే ఉన్నాయి. అధికారులు తూతూ మంత్రంగా సందర్శించిన దాఖలాలు ఉన్నాయి. రైతులు పలుమార్లు సంబంధిత అధికారులకు చెరువులకుంటలకు బుంగలు పడుతున్నాయని వాన కాలంలో అనేక సమస్యలు వస్తున్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్న రైతులు, అదిగో చేస్తాం ఇదిగో చూస్తాం అన్న చందంగా చూసి పోయారు తప్ప మరమ్మతులు చేయలేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువుకుంటల్లో మరమ్మతులపై నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. చెరువుకుంటలకు మరమ్మత్తులు చేయాలని పలుమార్లు రైతులు విన్నవించుకున్న సంఘటన స్థలాన్ని సందర్శించి ఇదిగో చేస్తున్నాం అంటూ కలయాపన చేస్తున్నారే తప్ప మరమ్మత్తులు చేసిన పాపాన పోవడం లేదంటూ ఆయా గ్రామాల రైతులు ఆవేదన వెళ్లగకుతున్నారు. ఆఫీసుల్లో కూర్చుని దర్జాగా జీతాలు తీసుకుంటూ చేయాల్సిన పనులను గాలికి వదిలేస్తూ తమ విధులను మమ అనిపిస్తున్నారన్నారు. భారీ వర్షాలు పడితే చెరువుల కుంటలు నిండుతే ఇబ్బందులు వస్తాయని. పంట సాగు చేయడానికి తూముల వద్ద పిచ్చి మొక్కలు ముళ్ళ కంపలతో ప్రమాదకరంగా ఉన్నాయని వ్యవసాయ సాగు నీళ్ల కోసం చెరువులో దిగితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



# నానో ఎరువులతో అధిక దిగుబడి

- తమ్మాయిపల్లిలో విజయవంతమైన క్షేత్ర ప్రదర్శన
- రైతులకు లాభాల పంట
- అధిక దిగుబడికి మార్గం
- కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రవికుమార్



**పాపన్నపేట జులై 11 (సిరి న్యూస్) :** మండలం, తమ్మాయిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి పి. నాగ మాధురి ఆధ్వర్యంలో నానో ఎరువులు, పీఎస్‌బీపై విజయవంతమైన క్షేత్ర ప్రదర్శన. పాపన్నపేట మండలం, తమ్మాయిపల్లి గ్రామంలో రైతుల భవిష్యత్తును మార్చగలిగే నూతన వ్యవసాయ పద్ధతులపై శుక్రవారం నాడు అద్భుతమైన క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయాధికారి పి. నాగ మాధురి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రవికుమార్ , నానో యూరియా, నానో డీఏపీ, మరియు భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పీఎస్‌బీ వంటి వినూత్న ఎరువుల ఉపయోగాలు మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు స్పష్టంగా వివరించారు. ఈ నూతన ఎరువులతో రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు, సాగు ఖర్చులను గణనీయంగా తగ్గించుకునే సువర్ణావకాశాన్ని ఉపయోగించుకోవాలని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేశారు.

### నానో ఎరువులు – రైతులకు ఎందుకు మేలు?

ఖర్చు తగ్గింపు సాధారణ డీఏపీ అవసరాన్ని సగానికి తగ్గించి, నానో డీఏపీ రైతులకు గణనీయమైన ఖర్చు ఆదా! సులభమైన వాడకం మరియు రవాణా నానో ఎరువులు వాడటం చాలా తేలికైనది, రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయి. భూమి ఆరోగ్యం మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలు ఈ నానో ఎరువులు వ్యవసాయ భూమిని ఆరోగ్యంగా ఉంచి, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తాయి.అని తెలిపారు. అధిక దిగుబడినిచ్చే నానో యూరియాను పిచికారీ చేసిన 2 నుండి 4 గంటల్లోనే 95% పోషకాలు మొక్కలకు అందుతాయి, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. ఈ ఉత్పత్తుల ఉపయోగాలు మరియు లాభాలను కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రవికుమార్,, మండల వ్యవసాయాధికారి పి. నాగ మాధురి రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, మరియు రైతులు రాంరెడ్డి, అవిల్ రెడ్డి, గొల్ల సాయిలు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలి

- వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేయాలి
- జులై 17న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- ఎన్ పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరి న్యూస్):** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనింటి నర్సిములు అధ్యక్షతన ఈ రోజు సుందరయ్య భవనలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శియం అడివయ్య, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు మాట్లాడుతూ పెండింగ్ పెన్షన్స్ మం జూరు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 17న కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్టంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారు.వికలాంగులు అనేక సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయక పోవడం వలన ఇబ్బంది పడుతున్నారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, తెలంగాణ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ చట్టలకు సవరణ చేసి స్థానిక గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ లలో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని కోరుతున్నాము. దేశంలో ఇప్పటికే తమిళనాడు, రాజస్థాన్ ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాంచంధర్, కృపవరం, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకం

- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ జులై 11 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్ చేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు నియోజకవర్గ అబ్జర్వర్ పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి టీజీఐఐసి చైర్మన్ డిసిసి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మరియు కోఆబ్జర్వర్ జనరల్ సెక్రెటరీ దయాకర్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనని, రైతు భరోసా, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీ గ్యాస్, వంటి ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో గ్రామ, మండల, బ్లాక్, స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పార్టీ ఎంతో కీలకమని స్థానికంగ వాటిని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న పార్టీ సంకల్పానికి ఇది నిదర్శమని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# సంగారెడ్డి కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీర్మానం సందర్భంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్ లో జరిగిన సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, తీర్మానం చేసిన సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మానసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జార్జ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల అధ్యక్షులు బుచ్చి రాములు, సిద్దన్న, మాజీ కౌన్సిలర్ ఉదయ భాస్కర్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆర్టిఏ నెంబర్ తాహిర్, కాంగ్రెస్ నాయకులు బొంగులో రవి, సత్యానారాయణ, కసిని రాజు, సునీల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**రాయికోడ్, జులై 11 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడు గరిబ్ (24) చెల్లి దూదేకుల షాజహా తెలిపిన వివరాల ప్రకారం... హాస్నాబాద్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను శుక్రవారం మృతుడు గరీబ్ స్టాట్ చేశాడు.ట్రాక్టర్ అసలు డ్రైవర్ సిరూర్ అశోక్ వచ్చి ఎందుకు ట్రాక్టర్ ను స్టాట్ చేస్తున్నావు అని అడగగా అక్కడ చిన్న గొడవ జరిగింది.ఇంతలో గ్రామస్తులు ఎందుకు అల చేస్తున్నావు గతంలో కూడా పంచాయతీ తాలం పగలగొట్టావు ఈ విషయం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.అంతలో మృతుడు గరిబ్ భయపడి పంచాయతీ కార్యాలయం ఆవరణలో తన మెడలో ఉన్న తవలును తీసుకొని అక్కడ కిటికీకి ఉరి వేసుకున్నాడు అని చెల్లి షాజహా తెలిపింది. ఈ సంఘటనపై పూర్తిగా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరింది.చెల్లి షాజహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై నారాయణ తెలిపారు.

# ఆర్టీసీ బస్సు కిందపడి ప్రయాణికుడి మృతి

**నారాయణఖేడ్ జూలై 11 (సిరిన్యూస్) :** మనూర్ మండల్ పరిధిలోని రాయిపల్లి బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు కిక్కిరిసిన ప్రయాణికులతో జహీరాబాద్ నుండి నారాయణఖేడ్ కి వస్తుండగా రద్దీలో బస్సు ఎక్కే ప్రయత్నంలో కంగ్టి మండలా కేంద్రానికి చెందిన రైతు సంగప్ప (45) డోర్ నుండి కాలు జారి పడడంతో వెనుక టైర్లు తలపై నుండి వెళ్ళగా అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన. మనూర్ పోలీసులు గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం. కంగ్టి మండల కేంద్రానికి చెందిన సంగప్ప రాయపల్లిలో ఓ భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడన్నారు. అయితే తన సొంత ఊరైన కంగ్టి కి వెళ్లే ప్రయత్నంలో జైరాబాద్ నుండి నారాయణఖేడ్ కు వస్తున్న ఆర్టీసీ బస్సును ఎక్కే ప్రయత్నంలో డోర్ నుండి కాలుజారి పడి వెనక టైర్ల కిందికి వచ్చి మృతి చెందినట్లు తెలిపారు. ఇతనికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారని తెలిపారు. ఇతని మృతితో భార్య ముగ్గురు కుమారులు వీధిన పడ్డారని వారిలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ధర్నాకు దిగారు. దీంతో నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి, వారి సిబ్బందితో ధర్నా వద్దకు చేరుకొని మృతుని కుటుంబ సభ్యులు బందులతో మాట్లాడి తగిన న్యాయం జరిగే విధంగా చూస్తామని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరిన్యూస్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి పట్టణంలో ర్యాలీని ప్రారంభించి, ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకోవాల్సిన ఆవశ్యకత, జనాభా పెరుగుదలపై మాట్లాడుతూ ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన రోజు గుర్తుగా 1989 నుండి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం, అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు పరిమిత సంతానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా 819 కోట్ల చేరగా 146 కోట్ల జనాభాతో ఉన్న (ప్రపంచ జనాభాలో 17.8 శాతం) భారతదేశం మొదటి స్థానంలో ఉంది. తెలంగాణ రాష్టంలో చేపట్టిన కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వలన సగటు సంతాన ఉత్పత్తి రేటు 1.6తో దేశ సగటుతో 2.1 పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నామన్నారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ నుండి డి ఎం హెచ్ ఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ మనోహర్ రెడ్డి జహీరాబాద్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ సంధ్యారాణి నారాయణఖేడ్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, ఆంధ్ర మహిళా సభ విద్యార్థులు, అంబేద్కర్ ఒకేషనల్ పారామెడికల్ కోర్స్ విద్యార్థులు, అర్బన్ హెల్త్ సెంటర్స్ స్టాఫ్, ఆశలు, డి ఎం హెచ్ ఓ స్టాఫ్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



- పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్

**టేక్మాల్, జులై 11 (సిరి న్యూస్) :** ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని వాటిని సంరక్షించాలని పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన టేక్మాల్ లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వనమాహిత్సవంలో కార్యక్రమంలో పాల్గొని మొక్క నాటారు. భావితరాలకు మనము ఇచ్చే సంపద ఆక్సిజన్ అని, ఆక్సిజన్ చెట్ల ద్వారా వస్తుందని అవగాహన గ్రామ గ్రామాలలో చెట్లు నాటి కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు ప్రతి మనిషి తన జీవిత కాలంలో ఒక ఐదు మొక్కలు నాయన నాటాలని వాతావరణ కాలుష్యాన్ని నివారించడం కోసం చెత్తను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎఫ్ఆర్వో వికాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ యం. అన్సార్, గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ యదయ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఎల్వోలు విధులను సక్రమంగా నిర్వహించాలి

- వెల్దుర్తి తహసీల్దార్ బాల లక్ష్మి

**వెల్దుర్తి జులై 11 (సిరి న్యూస్) :** 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు, ప్రతి ఒక్కరికి ఓటర్ నమోదు చేయాలని వెల్దుర్తి తాసిల్దార్ బాలలక్ష్మి, మాసాయిపేట్ తాసిల్దార్, జ్ఞాన జ్యోతి, అన్నారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణ కేంద్రం లోని రైతు వేదికలో, ఉమ్మడి వెల్దుర్తి మండల తహసిల్దార్ బాల లక్ష్మి, ఆధ్వర్యంలో బిఎల్ వోలకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాల లక్ష్మి మాట్లాడుతూ బి ఎల్ ఏ లు, తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా బిఎల్వోలకు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే, వారి పేరును తొలగించాలని సూచించారు. ఎవరైనా మర ణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి, తిరుగుతూ సర్వే నిర్వహించి, వారి వివరాలను సేకరించాలని, ఎవరైనా పేరు నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నగేష్ నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,వెల్దుర్తి తహసీల్దార్ బాలలక్ష్మి, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి,మాస్టర్ ట్రేనర్స్ లక్ష్మీనారాయణ,ప్రసన్నకుమార్, శివశంకర్, పాండరి, కొండల్, శ్రీనివాస్ గిర్దావర్,నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- డ్రైడే ఫ్రైడే ,ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన
- జడ్పీ సీఈఓ ఎల్లయ్య

**కౌడిపల్లి, జూలై 11 (సిరి న్యూస్):** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలలో చెత్తాచెదారం, నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్నా ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు విడుతలవారీగా బిల్లును అందుతాయి అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ,ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఇచ్చిన మాట నెరవేరింది

- రాజకీయ చరిత్రలోనే సంచలనం
- ప్రజలకు మాటిస్తే మడమ తిప్పని కాంగ్రెస్
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్
- 42శాతం బీసీలకు రిజర్వేషన్ ఒక చారిత్రకమైన నిర్ణయం
- దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం



**టేక్మాల్. జులై 11 (సిరి న్యూస్) :** బీసీలకు రాజకీయంగా ఎంతో గొప్ప అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. బీసీల రాజకీయ అభ్యున్నతికి కామారెడ్డిలో ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం మాటిస్తే తపం మడమ తిప్పం అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ స్థానిక ఎన్నికలకు చేసి చూపించడం జరిగిందని ఇది గొప్ప సాహసోపేత చారిత్రాత్మక నిర్ణయం అని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మా రమేష్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్పగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ లు అమలు చేసిందన్నారు అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు ఇచ్చిన మాట నెరవేరిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజస్కాంతాలపై వేసుకున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ రహదారి ప్రక్కన చెత్తా చెదారం



**నర్సాపూర్, జూలై 11 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కన లక్ష్మీ నరసింహ దేవాలయ స్థలంలో చెత్తను డంపింగ్ చేయడంతో గాలికి చెత్త చెదారం జాతీయ రహదారి పక్కన పేరుకుపోయి దుర్గంధమైన వాసన వస్తుందని సమీపంలో గురుకుల పాఠశాల ఉండడంతో వర్షాకాలంలో చెత్త కుళ్ళి పోయి దుర్గంధమైన వాసన ఈగలు.దోమలు వలన విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.చెత్త జాతీయ రహదారిపై పక్కన పేరుకుపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని చెత్తను జాతీయ రహదారికి దూరంగా మరొక స్థలంలో చెత్తను తరలించాలని ప్రజలు కోరుకుంటున్నారు



# గొల్లిపర్తిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..?
- విలేకరులకు సమాచారం ఇవ్వకపోవడంపై అనుమానాలు..?

**రామాయంపేట, జులై 11 (సిరి న్యూస్):** రామయంపేట మండలం గొల్లిపర్తి గ్రామం డెంగ్యూ విషజ్వరాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పర్యటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పర్యటన గురించి స్థానిక మీడియాకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మరోవైపు, గ్రామంలో నెలకొన్న దారుణమైన అపరిశుభ్రతను స్వయంగా చూసిన కలెక్టర్, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా స్థానికులు చెప్తున్నారు. శుక్రవారం, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్‌తో కలిసి గ్రామానికి చేరుకున్న కలెక్టర్, మురికి కాలువలు, పేరుకుపోయిన చెత్తాచెదారం, అపరిశుభ్ర పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ కేసులు పెరుగుదలకు ప్రధాన కారణం అపరిశుభ్ర వాతావరణమే అని భావించిన కలెక్టర్, మున్సిపల్ అధికారుల పనితీరును నిలదీసినట్టుగా తెలుస్తుంది. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో లేని విధంగా గొల్లిపర్తిలోనే డెంగ్యూ కేసులు ఎందుకు ఇంత ఎక్కువగా నమోదవుతున్నాయని..? అధికారులను ప్రశ్నించారు. ఈ ఘటన మున్సిపల్ శాఖలోని లోపాలను కళ్లకు కట్టినట్లు చూపింది. సాధారణంగా జిల్లా స్థాయి అధికారులు పర్యటించినప్పుడు, ప్రజలకు సమాచారం అందించేందుకు మీడియాను ఆహ్వానించడం ఆనవాయితీ. కానీ, ఈ పర్యటన విషయంలో అధికారులు గోప్యత పాటించడం విమర్శలకు దారితీసింది. తమ నిర్లక్ష్యం ప్రజల ముందు బయటపడుతుందనే భయంతోనే అధికారులు ఈ పర్యటనను రహస్యంగా ఉంచారని, డెంగ్యూ సమస్యతో సతమతమవుతున్న గ్రామస్తులు తమ సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకుండా చేశారని స్థానికులు మండిపడుతున్నారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, మున్సిపల్ శాఖలో ప్రక్షాళన అవసరాన్ని తెలియజేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే, కలెక్టర్ స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివంపేట్, జులై 11 (సిరి న్యూస్):** శివంపేట మండలం చిన్నాపూర్ గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు. శివంపేట్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు . గ్రామ అభివృద్ధికి కృషిచేసిన మాజీ సర్పంచులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శివంపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు మేలు

- రైతులకు జొన్నలు, మినుముల మినీ కిట్ల పంపిణీ
- సహాయ వ్యవసాయ సంచాలకులు డీవీ రాజశేఖర్



**కౌడిపల్లి, జులై 11 (సిరి న్యూస్):** ఈ వాన కాలంలో వర్షా బావ పరిస్థితుల దృశ్య రైతులు వరికి ప్రత్యాయమాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డీవీ రాజశేఖర్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని రైతు వేదికలో జాతీయ ఆహార పోషక భద్రత పథకం కింద అర్హులైన రైతులకు మినుములు, జొన్నల మినీ కిట్లను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివి రాజశేఖర్ మాట్లాడుతూ.. ఈ వాన కాల సీజన్లో వర్ష బావ పరిస్థితుల్లో వరి పంట వేసుకుంటే నీటికి ఇబ్బంది అవుతుందని వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటలు అయితే తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, మండల విస్తరణ అధికారిని సాహితీ ,సృజన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండి వైఖరి విరమించుకోవాలి



- మజ్దూర్ సంఘ్ యూనియన్ నాయకులు

**చేగుంట, జులై 11 (సిరి న్యూస్):** చేగుంట మండలం పరిధిలోని వడియారం గ్రామంలో ఏపీఎల్,అపోలో ట్యూబ్స్ లిమిటెడ్,కంపెనీలో యూనియన్ కార్మికులకు వేతన ఒప్పందం లోకంపెనీ యాజమాన్యం మొండి వైఖరి వివరించుకోవాలి అని మజ్దూర్ యూనియన్ నాయకులు అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి లోని లేబర్ కమిషనర్ ముందు ఎన్ని నోటీసులు పెట్టిన, కూడా వేతన ఒప్పందం గురించి చర్చకు రాకుండా,గత 15 నెలల నుండి 69 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని, ఇందుకు నిరసనగా గత నాలుగు రోజుల,నుండి నల్ల బ్యాచిలు ధరిస్తూ,కంపెనీ గేటు ముందు నినాదాలు చేస్తూన్నా పట్టించుకోవడం లేదన్నారు,యాజమాన్యం రెండు విధాలుగా అవలంబిస్తుందని , యూనియన్ లో ఉన్నవారికి ఒక విధంగా జీతం. యూనియన్ లో లేని వారికి ఒక విధంగా జీతం ఇస్తున్నదన్ని అన్నారు,ఈ కంపెనీ వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాలలో, యాసిడ్ వాటర్ వచ్చి, పొలాలు చాలా నాశనం అవుతున్నాయి. రైతులు కూడా వచ్చి కంపెనీ యందు చాలాసార్లు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు కానీ వారికి కూడా న్యాయం జరగలేదు. కంపెనీ మేనేజ్మెంట్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా దురదృష్టకారం, దీనికి ప్రతిగా 69 మంది యూనియన్ కార్మికులు కలిసి నేటి నుండి శాంతియుతంగా కంపెనీలో ట్యూన్ డౌన్ లో పాల్గొనడం జరిగింది.దీనికైనా అపోలో కంపెనీ ట్యూబ్స్ మేనేజ్మెంట్ మా వేతన ఒప్పందం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ కె. నర్సింలు, రాజ్ కుమార్, రామకృష్ణ ఎన్.శ్రీనివాస్, చవాన్ సురేష్ ,కుమార్,నవీన్ యాదవ్, పెద్దకృష్ణ,సునీల్ పాస్వాన్, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కౌడిపల్లి, జులై 11 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రథమిక పశువైద్యశాలను మెదక్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ లోని పలు రిజిస్టర్ లు తనిఖీ చేశారు. హెచ్ యెస్, బిక్ష్యా, ఎల్ యెస్ డి. వ్యాక్సిన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సీజనల్ వ్యాధుల పట్ల,అకాల వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ పర్వీన్ పాతిమా,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# తమ్ముడి చేతిలో అన్నదారుణ హత్య

- వాసు రామ్ తండాలో ఘటన



**కొల్చారం, జూన్ 11 (సిరి న్యూస్):** కుల్చారం మండలం వాసు రామ్ తండా కు చెందిన మోహన్ మత్య సొంత అన్నా తమ్ములు అన్నని అతి కిరాతకంగా హత్య చేసిన తమ్ముడు మోహన్ కొల్చారం మండల పరిధిలోని పరశురామ్ తండాలో ట్రాక్టర్ కిరాయి డబ్బుల విష యంలో తగాదా తీవ్ర రూపం దాల్చ దంతో తీవ్ర ఆవేశంలో ఉన్న తమ్ముడు అన్నను కత్ను దుకాణంలో ఉండగా సీసా పగలగొట్టి తీరాకంగా హత్య చేసి అతనిపై బండరాళ్లు వేసి మెడకు ఉన్న టవల్తో ఊపి రి పోయే వరకు గట్టిగా బిగించి సొంత అన్న అని కనికరం లేకుండా హత్య చేసిన ఘటన కొల్చారం మండలంలో కలకలం రేపింది మానవ సంబంధాలు మంట కలిసి పోతున్నాయి డబ్బులు మనుషులను ఏదైనా చేసేస్తున్నాయి హత్యకు గురయ్యారు అన్న మంట్యా 45 ఇతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు స్థానికులు తెలిపారు ఘటన స్థలాన్ని మెదక్ డిఎస్పి రూరల్ సీఐ స్థానిక ఎస్సై ఘటన స్థలానికి చేరుకున్నారు పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# గురువులు మానవాళికి మార్గదర్శకులు

• అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

**సిద్దిపేట టౌన్, జూలై 11 (సిరి న్యూస్) :** విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మానవాళికి మార్గదర్శకాలని,భారతీయ సనాతన సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిపిన గురువులు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారని, సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు.వ్యాస మహర్షి యోగా కేంద్రంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ , భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన గురు పూర్ణిమ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువులను గౌరవించడం,గురువుల బాటలో నడవడం మొదలగు భారతీయ మానవత్వ విలువలు ప్రపంచానికి దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నాయన్నారు. భారతీయ సనాతన సాంప్రదాయంలో గురువుల స్థానం అద్భుతంగా వర్ధిల్లిందని చెప్పారు. సమాజాన్ని మంచి మార్గంలో పయనింప చేయడానికి గురువుల కృషి విశిష్టమైనదని చెప్పారు.

# ఈవీఎంలకు గట్టి బందోబస్తు

• జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 11 (సిరి న్యూస్) :** రాష్ట్రంలోని అన్ని ఈవిఎం గోదాం ల తనికిలో బాగంగా శుక్రవారం హైదరాబాద్ నుండి అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఈవిఎం నోడల్ ఆఫీసర్ హరిసింగ్, ఈవిఎం కన్సల్టెన్సీ ఆఫీసర్ ప్రసాద్ కలెక్టర్ పక్కన గల ఈవిఎం గోదాం ను జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి పరిశీలించారు. లాగ్ బుక్ నీ వెరిఫై చేసి అందులో సంతకం చేశారు. సెక్యూరిటీ, సిసి కెమెరా మానిటరింగ్ రూమ్ పని తీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టు 24 గంటలు గట్టి బందోబస్తు తో విధులు నిర్వహించాలని, రెవెన్యూ అధికారులు తరచు పర్యవేక్షణ చెయ్యాలని కోరారు.

# కాంగ్రెస్‌తోనే పేదింటి కల సాధ్యం

• సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట రూరల్, జూలై 11 (సిరి న్యూస్) :** సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగురాజు నాయకత్వం లో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామని, మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతి ఒక్కరికి, రెండవ విడతలో న్యాయం చేస్తామని,పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ అనేక పథకాలను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపిక్రిష్ణ,యూత్ కాంగ్రెస్ నియోజిక ప్రెసిడెంట్ వాహబ్ పలువురు పాల్గొన్నారు.

# సైబర్ నెరాలతో జాగ్రత్తగా ఉండాలి

• పోలీస్ కమిషనర్ అనురాధ



**సిద్దిపేట ప్రతినిధి, జూలై 11 (సిరి న్యూస్) :** రానున్న రోజులలో సైబర్ నేరాలకు ప్రజలు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని, ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్,లోన్ ఫ్రాడ్,ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు.

# మరుగుదొడ్డి లేక అవస్థలు



• మరుగున పడ్డ మరుగుదొడ్డి
• సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 11 (సిరి న్యూస్) :** పరిసరాల పరి శుభ్రత, స్వచ్ఛత గురించి కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నాయి. పదేపదే ప్రచారం చేస్తు న్నారు. గ్రామీణ, పట్టణ పారిశుధ్య కార్యక్రమాలు చేప డుతున్నారు. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చుకోవాలని అధికారులు నిత్యం ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ఓవైపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న మరుగుదొడ్డి ప్రజలకు వినియోగంలో లేకుండా పోయింది. మరుగుదొడ్డి మొత్తం చెత్త చెదారంతో నిండిపోయి వినియోగంలో లేకుండా పోవడంతో స్థానిక వ్యాపార, వాణిజ్య సముదాయం వారు ఆసుపత్రి లోపలికి వెళ్లి తమ కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మనుగడలోకి ఉన్న ఈ టాయిలెట్లు ఇప్పుడు ఇలా వినియోగంలోకి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని.. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆషాడ బోనాలు

**సదాశివపేట. జూలై 11 (సిరి న్యూస్) :** కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి బోనాలతో మహిళలు ఊరేగింపుగా , పోతురాజు విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో, యువకులు భక్తి పాటల నృత్యాలతో డప్పు వాయిదాల మధ్యన అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. కుమ్మరివాడ నుండి మొదలైన బోనాలు గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరము వరకు చేరుకొని మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు దొడ్ల శివయ్య, సూరి, మల్లేశం, గణేష్, నారాయణ, లింగయ్య, వెంకట్ , 16వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గుజ్జరి శంకర్, కుమ్మరి సంఘం నాయకులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రారం ఘటన దురదృష్టకరం

- అతిత్వరలో విగ్రహాల పున:ప్రతిష్ఠాపన
- సీసీ కెమెరాలు ఏర్పాటు
- పరమత సహనానికి ప్రతీక పటాన్‌చెరు



**పటాన్‌చెరు, జూలై 11 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామ పరిధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో చర్చించి అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపనతో పాటు, సీసీ కెమెరాలు, బలిపీఠం, ఆలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామ పుర ప్రముఖులు, పోలీసు అధికారులతో కలిసి ఆలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం మతిస్థిమితం లేని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే గ్రామ పెద్దలతో పాటు. పోలీసులు అధికారులతో చర్చించి అవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమయమనంతో వ్యవహరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పీఏసీఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రేమికుడికి
# వజ్ర పురస్కారం



**నారాయణఖేడ్ జూలై 11 (సిరిన్యూస్):** ఖేడ్, నియోజకవర్గం నాగలగిద్ద మండల్ ముక్తాపూర్ గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు పాలడుగు జ్ఞానేశ్వర్ కు వజ్ర పురస్కారం. గత పది సంవత్సరాల నుండి పర్యావరణ రంగంలో చేస్తున్న విశేష కృషికి గాను పర్యావరణహిత కార్యక్రమాలు గుర్తించి సిద్దిపేట వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపేట, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, యోగ గురువు తోట సతీష్, రామ్ రెడ్డి, తోట అశోక్ వజ్ర పురస్కరాన్ని జ్ఞానేశ్వర్ కు బహూకరించారు .ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు.

# పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్‌చెరు, జూలై 11 (సిరి న్యూస్) :** పటాన్‌చెరు పట్టణంలోని పలు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్టు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ కలిసి పట్టణ పరిధిలోని వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ...పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం కృషి కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు వంటి ప్రాధాన్యతా అంశాలపై దృష్టి సారించామన్నారు. కాలనీల్లో ఉన్న అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ పనులు పూర్తయ్యాక నివాసితుల జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రజల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, టప్ప కుమార్, నర్సింహా రెడ్డి, సంజీవ్ రెడ్డి, ఎట్టయ్య, మాణిక్యం, నివర్తిదేవ్, సత్తయ్య, శ్యామ్, నాగ రాజు, భరత్, పట్టణ పుర ప్రముఖులు, కుల సంఘాల సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ధ్వంసంపై
# ఎంపీ ఆగ్రహం



**పటాన్ చెరువు, జులై 11 (సిరి న్యూస్):** పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో హనుమాన్ విగ్రహం విధ్వంసం జరిగిన సంఘటనపై మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి, లతో కలిసి సంఘటన జరిగిన గుడి ని సందర్శించారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు.ఈ దారుణ ఘటనపై బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణను వేగవంతంగా నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఇటువంటి అసభ్య చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# విగ్రహాలు ధ్వంసం ఇది మూడోసారి

- జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**పటాన్‌చెరు, జిల్లా 11 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో హిందూ దేవతల విగ్రహాలు ధ్వంసం చేయడం ఇది మూడో సారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రుద్రారం హనుమాన్ గుడి వద్ద ఆమె విలేకరులతో తో మాట్లాడుతూ రుద్రారం గ్రామం హనుమాన్ దేవాలయం లో అగంతకుడు చొరబడి విగ్రహాల ధ్వంసం చేసిన సంఘటన ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంగారెడ్డి, పటాన్ చేరు ప్రాంతంలో తరచూ జరుగుతున్నాయని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాగే సదాశివ పెట పట్టణంలో జరిగినప్పుడు మతిస్థిమితం లేని వ్యక్తి అనే సాకుతో వదిలేశారన్నారు. ఇప్పుడు కూడా అదే మాట మాట్లాడుతున్నారని అన్నారు. పటాన్ చెరువు పరిధి లోని జిన్నారం లో గత నెలలో కోతుల పేరు చెప్పి వదిలేశారన్నారు. కానీ ప్రతి సారి ఏదో ఒక సాకు చెప్పి వదిలేయడం, పలు అనుమాలకు తావిస్తుందని అన్నారు. కేవలం హిందూ దేవీదేవతల విగ్రహాలను మాత్రమే ధ్వంసం చేయడం వెనుక కచ్చితమైన కుట్ర కోణం దాగి ఉందనే అనుమానం కలుగుతుందని, వెంటనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తే తప్ప మళ్ళీ పునరావృతం కావని పోలీస్ లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, ఆర్ ఎస్ ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మధుర నేని సుభాష్ చందర్, పటాన్ చెరువు నాయకులు శేషాద్రి, జిల్లా బీ జె పి ఉపాధ్యక్షులు పోచారం రాములు, నాయకులు ప్రతాప్ రెడ్డి, సంగమేశ్వర్, బీజేవైఎం నాయకులు ప్రవీణ్, రుద్రారం గ్రామస్థులు పెంటేష్, రాజేష్ విరారెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి ఆస్పత్రి పాలు

- **చికిత్స పొందుతున్న ఖేడ్, వలస కూలీలు**

**నారాయణఖేడ్ జూలై 11 (సిరి న్యూస్):** కూకట్‌పల్లి కళ్ళు కాంపౌండ్ లో కళ్ళు తాగి ఆసుపత్రి పాలైన వారిని పరామర్శించిన ఖేడ్, మాజీ ఎమ్మెల్యే యం, భూపాల్ రెడ్డి, నారాయణఖేడ్, నియోజకవర్గానికి చెందిన పలువురు హైదరాబాదుకు వలస కూలీలుగా వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే వీరికి రోజు పని దిగగానే కళ్ళు తాగే అలవాటు రోజు మాదిరిగానే కూకట్పల్లిలోని ఓ కళ్ళు కాంపౌండ్ లో కళ్ళు తాగారు. ఆ రోజు ఏం జరిగిందో ఏమో కానీ కళ్ళు తాగగానే వాంతులు విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. వీరందరూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన పోచవ్వ, నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన యాదమ్మ, మరియు నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రాములు అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేతలు చేతకాని ప్రభుత్వం అన్నారు. మేము అధికారంలోకి రాగానే మద్యాన్ని, నిషేదిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మరిచిపోయారన్నారు. వీరి అండతోనే విచ్చలవిడిగా కళ్ళు కల్తీ జరుగుతోందని దానిలో డ్రగ్స్ వాడడం వలన ప్రజలు ప్రాణాలు ప్రాణాలు విడిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెలిసి వీటిని నిర్మూలించి తగిన చర్యలు తీసుకొని



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కృష్ణమూర్తి, ఆంజనేయులు, సతీష్, పురుషోత్తం, అనిల్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# నేడు బోనాలు



**జహీరాబాద్, జూలై 11 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని హమాలీ కాలనీ లో శనివారం బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్దమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 1 గంటలకు బోనాలు నిర్వహించడం జరుగుతుందని మహిళ లు సమయానికి బోనాల తీసుకొని రాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదలు పొందగలరని, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

- **చెక్కులు ఎమ్మెల్యే అందజేత**



**హత్నూర, జులై 11,(సిరి న్యూస్) :** సీఎం సహాయ నిధి పథకం ద్వారా పేదలకు ఎంతో లబ్ధిఆ చేకురుతుందని ఈ ఆర్థిక సహాయాన్ని సద్విని యోగం చేసుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం అన్నారు. నర్సాపూర్ లో ఎమ్మెల్యే స్వగృహంలో లబ్ధిదారుల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకి పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారులు హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సార యాదగిరి 60000,రామా గౌడ్ 8500 హనుమంతుల మంజుల 27000 తిమ్మి అనురాధ 22000 గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన చెక్కును పొందారు. ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ , సారా నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షను జయప్రదం చేయండి



**హత్నూర, జూలై 11 (సిరిన్యూస్) :** కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జులై 14 న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహార దీక్షను జిల్లాలోని కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్ ఆశన్న గౌడ్ శుక్రవారం కోరారు. దౌల్తాబాద్ రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెట్టు మీది కంచి పడి మరణించిన కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేషియా విడుదల చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన నేటికీ మంజూరు చేయలేదని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ మరణించిన కల్లు గీత కార్మిక కుటుంబాల బాధ్యతలతో ఎక్సిగ్వేషియా మంజూరు చేయాలని, పెన్షన్ మంజూరు కోరుతూ నిరాహారదీక్ష చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈత ,తాటి చెట్ల పెంపకం జీవో 560 ప్రకారం ఎకరాల భూమి ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాలు ఇచ్చిన సొసైటీలకు భూమి పొజిషన్ చూపించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అరులైన కల్లుగీత కార్మికులకు టీ ఎఫ్ టీ లైసెన్సులు మంజూరు చేయాలని, గ్రామాలలో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్టు షాపులను అరికట్టాలని, శాంపిల్స్ పేరుతో కల్లు దుకాణాలపైఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని ఈత తాటి చెట్లనురియల్ ఎస్టేట్ పేరుతో నరికి వేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని. కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించి గీత కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ చేపట్టిన ఈ నిరాహార దీక్షను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా నాయకులు రాజా గౌడ్, కృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, సత్యనారాయణగౌడ్ రామ గౌడ్ ,నాగేష్ గౌడ్, శేఖర్ గౌడ్ బిక్షపతి గౌడ్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం

**సదాశివపేట, జూలై 11 (సిరి న్యూస్):** సదాశివపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం మరియు ఇతర న్యాయపరమైన విషయాల గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి సౌజన్య. ఈ సందర్భంగా జడ్జి సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్ చేయడం ద్వారా చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు సుధీర్, బాబు, కళాశాల సిబ్బంది డాక్టర్ సిద్దులు, శకుంతల, సరవయ్య, సావిద్య, రాజిరెడ్డి, శంకరయ్య మరియు విద్యార్థులు , కస్తూర్బా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, జులై 11 (సిరి న్యూస్):** కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను నారాయణఖేడ్ బీజేపీ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్ల తినిపించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ సాధారణ కార్యకర్తగా మొదలైన బండి సంజయ్ ప్రయాణం కార్పొరేటర్, బ్యాంకు డైరెక్టర్ గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పార్లమెంట్ సభ్యులుగా ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రిగా అంచాలంచాలుగా ఏదిగారన్నారు. పార్టీ అభివృద్ధికి కూడా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బీజేపీ పార్టీ ఎదుగుదలకు బండి సంజయ్ కృషి చేశారాని అన్నారు. యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ




దశరథ్, యువ మోర్చా భూంరాజ్, లోకేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం

• గ్రామ ప్రజల అవస్థలు





**చిన్నశంకరంపేట జులై 10 (సిరి న్యూస్) :** చిన్నశంకరంపేట మండల పరిధిలోని కొర్విపల్లి తండాలో పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామస్తులు ఆరోపించారు గ్రామంలోని మురికి కాలువలు తీయకపోవడంతో ఆ మురికి కాలువల ద్వారా దుర్వాసన వస్తుందని మరియు ఇది వర్షాకాలం కావడంతో మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలించడం జరుగుతుందని, గ్రామంలోని వీధి దీపాలు కూడా రావడంలేదని పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లగా సరైన స్పందన లేదని అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి సింగిల్ పేస్ మోటార్ మరమ్మతు కొరకు బయటకు తీసి దాదాపుగా 15 రోజులు కావస్తున్న ఆ మోటర్ ను మరమ్మత్తు చేయించడం లేదని గ్రామంలోని సమస్యలను చాలాసార్లు పంచాయితీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, పాఠశాలలోని విద్యార్థులకు నీటి సౌకర్యం లేక తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని ఈ విషయాన్ని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా తమకు నిధులు లేవని తెలిపారు. మారుమూల తండాలో ఉన్న సమస్యను పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ యొక్క సమస్యను సత్వరమే ఉన్నతాధికారులు పరిష్కరించి పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.

## 12న కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం





**నారాయణఖేడ్ జూలై 11 (సిరి న్యూస్) :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 12న సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లో సంజీవరెడ్డి, ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన మాజీ.. సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మురళీకృష్ణ

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 11 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా నూతనంగా డా.మురళి కృష్ణ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదే విదంగా సంగారెడ్డి జిల్లలో అన్ని రకాల పేద ప్రజలకు చేస్తున్న వారు సేవ కార్యక్రమాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందంతో పాటు నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ, సంగారెడ్డి జిల్లా స్వేరో స్పోక్ పర్సన్ మల్లేష్ గౌడ్, నేటివ్ ఇండియన్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు.



# ఎస్బీ ద్వారా మొక్కల పెరుగుదల వేగవంతం

• వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ



**వెల్దుర్తి, జులై 11 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో పిఎస్బి భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా ద్వారా వరి నారు వేరు క్షేత్ర స్థాయి ప్రదర్శన వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతిలో ముందుగా ఒక్క చిన్న మడుగులో ముప్పై, లీటర్ల నీళ్ళు ఉండేలా చేయాలని, అందులో పిఎస్బి ద్రావణం వేసి, తరువాత వరి నారు ను పది హేను, నుండి ముప్పై, నిమిషాలు ఉంచి వరి నాటు వేసుకోవాలన్నారు. ఇలా చేస్తే ప్రధాన పొలంలో వచ్చే తెగుళ్ల బెడద తగ్గుతుందని, పిఎస్బి ఫాస్ఫరస్ కరిగించే బాక్టీరియా అనేది మొక్కలకు ఉపయోగపడని ఫాస్ఫరస్ ను మొక్కలు గ్రహించేలా మారుస్తుందన్నారు. నేలలోని కరగని ఫాస్ఫరస్ ను, మొక్కలు ఉపయోగించుకునేలా చేస్తుందని, వరి దిగుబడి కూడా పేరుతుందన్నారు.రైతులు నాటు వేసే ముందు వరి నారు చివర ఆకులని కత్తిరించి లేదా తుంచి నాటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సాదాల నర్సింలు, నరేశ్, అంజయ్య పాల్గొన్నారు..

## జన సమూహం ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలి

• చోరీకి గురైన సెల్ ఫోన్ల అప్పగింత

• ఆనందం వ్యక్తం చేసిన బాధితులు

**కౌడిపల్లి, జులై 11 (సిరి న్యూస్) :** <జన సమూహం ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మగ వారు సెల్ ఫోన్ ను మీద జేబులో ఉంచారదని అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై రంజీత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సెల్. ఫోన్ లు పోగొట్టుకున్న భాదితులకు సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 6 మందికి హరీష్ రెడ్డి,ఎల్లం,షాదుల్లా, ప్రవీణ్,రాఘవేందర్ రెడ్డి,ఆంజనేయులు లకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జన సమూహంలో ఉన్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.